జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 20, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




# కాపు-కమ్మ కలిశారు!

- గుంటూరు-కృష్ణా-ప్రకాశంలో కమ్మ-కాపు కలసి కదనం
- గుంటూరులో కమ్మవర్గం కంటే ఎక్కువ పనిచేసిన కాపులు
- టీడీపీ అభ్యర్థులకు దన్నుగా నిలిచిన కాపు-బలిజలు
- కాపు అభ్యర్థులకు బాసటగా నిలిచిన కమ్మవర్గం
- గుంటూరు సిటీలో టీడీపీ అభ్యర్థికి చేయిచ్చిన కమ్మ నేతలు
- మాధవికి బాసటగా నిలిచిన బ్రాహ్మణ-వైశ్య వర్గం
- పోలింగ్ రోజున కనిపించని కమ్మ అగ్రనేతలు
- కన్నా చొరవతో మాధవికి జైకొట్టిన కాపులు
- 'సీమ'లో సైకిలెక్కిన బలిజలు
- ఇక కాపు-కమ్మ వర్గ శత్రుత్వానికి తెర
- కులాల చరిత్రలో కొత్త కోణం

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుల చరిత్రలో ఇదో కొత్త కోణం. వర్గ శత్రువులుగా పేరున్న కమ్మ-కాపు వర్గాలు, ఈ ఎన్నికల్లో వైసీపీపై కలసి కదం తొక్కిన వైచిత్రి దర్శనమిచ్చింది. ఇది కులరాజకీయాల్లో కొత్త మలుపు. గుంటూరు-కృష్ణా-ప్రకాశం జిల్లాల్లో కాపులు, గంపగుత్తగా సైకిలెక్కి, ఆ పార్టీ అభ్యర్ధులను విజయపథాన నడిపించడం ఒక విశేషమయితే.. తమకు అవకాశాలు దక్కని అసంతృప్తితో, కొన్ని చోట్ల కమ్మ వర్గ నేతలు పోలింగ్ రోజున ఇంటికే పరిమితమైన వైచిత్రి మరొకటి దర్శనమిచ్చింది. ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ.. వర్గశత్రువులుగా పేరున్న కాపు-కమ్మ కలసిపోవడమే ఈ ఎన్నికల ప్రత్యేకత. దానికి కారకుడైన జనసేనాధిపతి పవన్ కల్యాణ్‌ను అభినందించాల్సిందే.

ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కలలో కూడా ఊహించని, కాపు-కమ్మ వర్గ ఏకీకరణ.. కలసి అడుగులు వేయడం శుభపరిణామం. దానికి జనసేన ప్రధాన కారణమన్నది సుస్పష్టం. పవన్‌పై విశాఖలో వేధింపులు ప్రారంభమైనప్పటి నుంచీ, వారిలో వైసీపీని ఓడించాలన్న ప్రతీకారేచ్ఛ పెరిగింది. అది ఈ ఎన్నికల్లో టీడీపీతో జత కట్టడం ద్వారా నెరవేరినట్టయింది.

నిజానికి వంగవీటి రంగా హత్య తర్వాత కోస్తాలో, కమ్మ-కాపు వర్గాల మధ్య వర్గ శత్రుత్వానికి తెరలేచింది. ఉభయ గోదావరి, ఉత్తరాంధ్రపై ఆ ప్రభావం పెద్దగా కనిపించదు. ఎందుకంటే అక్కడ కమ్మ వర్గం తక్కువకాబట్టి! కాబట్టే ఈ జిల్లాల్లో కమ్మలపై కాపులకు పెద్దగా ద్వేషం కనిపించదు.

పశ్చిమ గోదావరిజిల్లాలో ఏలూరు, దెందులూరుబీ తూర్పు గోదావరి జిల్లాలో రాజమండ్రి, పెద్దాపురం వంటి కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే కమ్మ వర్గం అధిపత్యం కనిపిస్తుంది. ఆ జిల్లాల్లో అంతా కాపు-బీసీ-ఎస్సీల హవానే. కాపు-బీసీ వర్గాల మధ్య ఒకసారి, కాపు-ఎస్సీల మధ్య మరొకసారి ఘర్షణలు జరుగుతుంటాయి. అందువల్ల గోదావరి-ఉత్తరాంధ్రలో కొన్ని సందర్భాల్లో మినహా.. కాపులు టీడీపీవైపే కొనసాగుతున్నారు.

అయితే ప్రధానంగా విజయవాడ సిటీ-గుంటూరు జిల్లాల్లో దాని ప్రభావం ఇటీవలి

మిగతా.. 2లో




# జస్టిస్ ఫర్ ఏబీవీ

- ఒక్క రోజు ముగియకముందే #JusticeforABV ఆన్‌లైన్ ఉద్యమానికి విదేశాల నుంచి 15 వేల మంది స్పందన

విజయవాడ, మహానాడు:

డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసిన మొదట్లో కొందరు శ్రేయోభిలాషులు సలహా ఇచ్చారు, రాజ్యం అనేది అత్యంత బలమైన వ్యవస్థ, ఒక వ్యక్తిగా దానితో పోరాడలేవు, నిజమేదైనా, న్యాయం నీ పక్షానున్నా, లొంగిపోవడం ఉత్తమం అని. ఈ మధ్యన తానా సభలకు వెళ్ళినప్పుడు చాలా మంది ఎన్ఆర్ఐలు కూడా అదే ప్రశ్న అడిగారు. ఎందుకు ఇంత ఫైట్ చేస్తున్నారు, మీరు కేవలం ఒక ఉద్యోగి మాత్రమే కదా, అంత పోరాటం అవసరమా అని.

దానికి ఏబీవీ ఇచ్చిన సమాధానం ఒకటే – ఒక మనిషిగా, ఒక ఉద్యోగిగా నన్ను నేను 30 సంవత్సరాలుగా మలుచుకున్నాను. నా విలువలను నేను ఎంచుకున్నాను. అలాగే నడుచుకున్నాను. ఇవాళ ఒక ఆర్థిక ఉగ్రవాది, ఒక

మిగతా.. 2లో




# హరిత నిర్మాణాలకు ప్రభుత్వం ప్రోత్సాహం

- పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామం
- రీజినల్, ఔటర్ రింగు రోడ్డు మధ్య పారిశ్రామిక క్లస్టర్లు
- గ్రీన్ ప్రాపర్టీ షోలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

హైదరాబాద్, మహానాడు:

పర్యావరణాన్ని కాపాడే విధంగా భవన నిర్మాణాలు ఉండాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన గ్రీన్ ప్రాపర్టీ షో ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 50 శాతం నీరు, 40 శాతం విద్యుత్ ఆదా చేసే రీతిలో నిర్మించే గ్రీన్ బిల్డింగ్స్‌కు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. సగటు మానవుడు కొనుగోలు చేసే విధంగా గ్రీన్ బిల్డింగ్స్ నిర్మాణాలు ఉండాలని బిల్డర్లను కోరారు. హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు స్వర్గధామంలాంటిదని అభివర్ణించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే తెలంగాణ రాష్ట్రం పట్టణ రాష్ట్రంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు మధ్య పారిశ్రామిక క్లస్టర్లు నిర్మించనున్నామని తెలిపారు. ఈ రెండిటి మధ్యలో పరిశ్రమలు పెద్దఎత్తున రానున్నాయన్నారు. నగరం నలు మూలల మెట్రో రైలును విస్తరించి ఆలోచనలో ఉన్నామని తెలిపారు.

# వైసీపీ గబ్బు పార్టీయేనట!

- వెంకన్న సాక్షిగా కమలాపురం వైసీపీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మనసులో మాట
- అల్లుడు జగన్ పక్కలో బాంబు పేల్చిన మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి
- కౌంటింగ్ ఏజెంట్ల ఆత్మస్థైర్యం దెబ్బతీశారని తలపట్టుకున్న వైసీపీ అభ్యర్థులు



(అన్వేష్)

మనసులో గూడుకట్టుకున్న నిజాలు ఒక్కోసారి తెలియకుండానే బయటకు తన్నుకొచ్చేస్తుంటాయి. వైసీపీ అధినేత-సీఎం జగన్ మేనమామ, కమలాపురం వైసీపీ అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డి కూడా ఇలాగే తిరుమల వెంకన్న సమక్షంలో మనసులో మాట బయటపెట్టి, అల్లుడి పక్కలో బాంబు పేల్చారు. వైసీపీ ఈ రాష్ట్రాన్ని గబ్బు పట్టించారని.. దేవుడి సమక్షంలోనే నిజం కక్కేశారు. ఇప్పుడిది రాజకీయవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

తిరుమల వెంకన్న దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆ సందర్భంగా 'రాష్ట్రాన్ని గబ్బు చేసిన పార్టీ వైసీపీ' అని మనసులో మాట బయటపెట్టడం.. అది కాస్తా సోషల్ మీడియాలో దుమ్మురేపటం జరుగుతోంది. ఇప్పుడిది సోషల్‌మీడియాలో యమా ట్రెండింగ్‌గా మారింది.

ఇప్పటికే వైసీపీ తరఫున ఎవరూ బెట్టింగులు కాయవద్దని, మొన్నటివరకూ జగనన్న సర్కారులో కొలువు వెలగబెట్టిన కొమ్మినేని శ్రీనివాసరావు వారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజానికి వైసీపీ గెలుస్తుందని బెట్టింగులు కట్టేవాళ్లే లేకుండా పోయారని.. ఆ పార్టీ జల్సారాయుళ్లు తెగ బాధపడుతున్న సమయంలో, స్వయంగా జగన్ మేనమామ రవీంద్రనాధరెడ్డే.. వైసీపీ ఈ రాష్ట్రాన్ని గబ్బుపట్టించిందని నిజం కక్కేస్తే.. ఇక కౌంటింగ్‌లో కూర్చునేందుకు ఏజెంట్లు ఎవరు దొరుతారబ్బా? అని ఆ పార్టీ అభ్యర్థులు తలపట్టున్నారట.

- తెలంగాణలో మళ్లీ వసూళ్ల రాజ్యం
- హామీలపై కార్యాచరణ లేదు
- బీజేపీ నేత ఈటెల రాజేందర్ ధ్వజం




## అవినీతిలో ఆరితేరిన రేవంత్‌రెడ్డి

5లో

## మేయర్, కార్పొరేటర్ల కిడ్నాప్‌నకు యత్నం



- అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి కాంగ్రెస్ కుట్రలు
- ట్విట్టర్ వేదికగా ఖండించిన మాజీమంత్రి హరీష్‌రావు

5లో

## దిగిపోయే ముందు బిల్లుల చెల్లింపుల్లో చేతివాటం

చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

6లో

## ఆ మొబైల్ ఫోన్లు అన్నీ బ్యాన్



5లో

# న్యాయవ్యవస్థను నాశనం చేసిన జస్టిస్ ఎన్వి రమణ

- అవినీతి ఎన్నిరకాలుగా చేయొచ్చో జగన్ చూపించారు
- రాజకీయాలను డబ్బుతో నడిపింది చంద్రబాబే
- డీజీపీని మార్చకుంటే రాష్ట్రం వల్లకాడు అయ్యేది
- గుజరాత్ పోర్టు నుంచే గంజాయి, డ్రగ్స్ సరఫరా
- తెలుగు ప్రజలకు ప్రధాన శత్రువు మోదీనే
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు

గుంటూరు, మహానాడు:

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయ వ్యవ స్థను, తెలుగు ప్రజలను నాశనం చేసింది మాజీ సీజే వెంకటరమణ, వెంకయ్య నాయుడేనని వ్యాఖ్యానించారు. అవినీతిని ఎన్నిరకాలుగా చేయవచ్చో జగన్‌మోహన్‌రెడ్డి వద్ద నేర్చుకోవచ్చని, చంద్రబాబు బతుకుతెరువు రాజకీయాల కోసమే మోదీతో కలిశారని పేర్కొన్నారు. 97 శాతం రాజకీయాలు డబ్బుతో నడుస్తున్నా యని, మొట్టమొదటగా రాజకీయాలను డబ్బుతో నడిపించింది చంద్రబాబు నాయుడేనని అన్నారు. గుజరాత్‌లోని ముందనార్ పోర్టు నుంచి గంజాయి, డ్రగ్స్ సరఫరా అవుతున్నాయని చెప్పిన నారాయణ ఎన్నికలకు ముందు డీజీపీని మార్చకపోతే రాష్ట్రం వల్లకాడు అయ్యేదని వ్యాఖ్యానించారు. ఎన్నికల తరువాత పోలీసుల వైఫల్యం వల్లే దాడులు జరిగాయని, ఓటమి తప్పదని వైసీపీ వారు దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు.



### కేంద్రంలో బీజేపీ ఓడిపోతుంది..

ఆర్ఎస్ఎస్ వాళ్లు కన్నయ్యపై దాడులు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే బీజేపీ ఓటమి పాలవుతుందని, 400 సీట్లు వస్తాయంటూ బీజేపీ మైండ్ గేమ్ ఆడుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ఓడిపోతుందని, ఏపీలో ప్రభుత్వం మారబోతుందని చెప్పారు. ప్రస్తుతం ముస్లింలు బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని, తెలుగు ప్రజలకు మొదటి శత్రువు మోదీనే అని పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 20, మే 2024

## నేటి నుంచి
# దోస్త్ వెబ్ ఆప్షన్లు

హైదరాబాద్, మహానాడు::రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా, సోమవారం నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానున్నది. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,066 డిగ్రీ కళాశాలల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు నిర్వహిస్తున్నారు.

# కాపు-కమ్మ కలిశారు!

(మొదటిపేజీ తరువాయి..)

కాలం వరకూ కొనసాగింది. ఈ రెండు ప్రాంతాల్లోనే ఈ వర్గవిద్వేషాలు దశాబ్దాలపాటు కొనసాగాయి. ఈ జిల్లాల్లోని చాలా గ్రామాల్లో ఇప్పటికీ రంగా-పరిటాల రవి విగ్రహాలు కనిపిస్తుంటాయంటే.. వారిలో కులాభిమానం ఏ స్థాయిలో నాటుకుపోయిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. వంగవీటి రంగా భార్య రత్నకుమారి, కొడుకు రాధా టీడీపీలో చేరినప్పటికీ.. విజయవాడ సిటీ, గుంటూరు జిల్లాలో కాపులు మాత్రం.. రంగా హత్యకోణంలో కమ్మవర్గంపై తమ ద్వేషాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

దానితో కాపుల పార్టీగా ముద్ర ఉన్న జనసేన పార్టీ, కమ్మ పార్టీగా ముద్రపడ్డ టీడీపీతో జతకట్టినా.. కాపులు టీడీపీకి ఏమేరకు ఓట్లు వేస్తారన్న అనుమానం, ఈ ఎన్నికల ముందు వరకూ ఉండేది. కానీ పోలింగ్‌లో ఆ అనుమానాలు పటాపంచలయి.. కమ్మ-కాపు కలసిపని చేసిన, అద్భుత సమీకరణ దర్శనమిచ్చింది.

ఈ నేపథ్యంలో టీడీపీ-జనసేన కూటమిగా ఏర్ప డటం, ఈ కుల వాతావరణం కొత్త మలుపు తిరిగేందుకు కారణమయింది. తాజా ఎన్నికల్లో కాపులు అధిక సంఖ్యలో ఉన్న నియోజకవర్గాలు, టీడీపీ అభ్యర్థికి జైకొట్టాయి. అదే సమయంలో కమ్మ వర్గం ఎక్కువగా ఉన్న నియోజక వర్గాలు, కాపు అభ్యర్థులకు దన్నుగా నిలిచాయి. నిజంగా ఇది ఎవరూ ఊహించని పరిణామమే. జనసేనతో కలసిన క్రమంలోనే ఈ కలయిక సాధ్యమైందన్నది నిష్ఠుర నిజం.

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు, కమ్మ వర్గం పూర్తిస్థాయిలో దన్నుగా నిలిచింది. ఇక్కడ అంబటి రాంబాబు అభ్యర్థిత్వం వల్ల కాపుల్లో స్వల్పంగా చీలిక వచ్చినప్పటికీ, కమ్మవర్గం మాత్రం గంపగుత్తగా కన్నాకు జైకొట్టింది. ఇక గుంటూరులో కాపులపై ఎక్కువ ప్రభావం ఉండే కన్నా లక్ష్మీనారాయణ చొరవతో, అక్కడ కాపులంతా గుంటూరు టీడీపీ అభ్యర్థి మాధవికి దన్నుగా నిలిచారు. మాధవిని గెలిపించాలంటూ కన్నా కాపులకు ఇచ్చిన పిలుపు పోలింగ్‌లో బాగా పనిచేసినట్లు కనిపించింది.

విచిత్రంగా ఇక్కడ టికెట్ కోసం పోటీపడిన కమ్మ నేతలు, పోలింగ్ రోజున ముఖం చాటేశారు. వారితో సమన్వయం చేయడంలో మాధవి వైఫల్యం చెందారన్న విమర్శ ఉన్నప్పటికీ, రాష్ట్ర నేతలుగా ప్రచారం చేసుకునే గుంటూరు నగర కమ్మ నేతల్లో, అధిక శాతం ఎన్నికల్లో పనిచేయలేదన్న ఆరోపణలున్నాయి. మరికొందరు వైసీపీ అభ్యర్థితో కుమ్మక్కయారన్న ఆరోపణలూ వినిపించకే పోలేదు. అయితే వీరికి టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో మాత్రం బోలెడంత పలుకుబడి ఉండటం విశేషం.

మరికొందరు అగ్రనేతలకు వైసీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డితో వ్యాపార సంబంధాలు-సెటిల్‌మెంట్ బంధాలు ఉండటం విశేషం. వీరంతా వచ్చే ఐదేళ్లను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి చేయిచ్చా రని పార్టీ వర్గాలు బహిరంగంగానే చెబుతున్నాయి. ఇక్కడ కొంతమంది కమ్మ నేతలకు 'ఆల్‌పార్టీ లీడర్స్' అన్న ముద్ర ఉన్నప్పటికీ, వారికి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రెడ్‌కార్పెట్ వేయమడే వింత.

అయినప్పటికీ కాపు-బ్రాహ్మణ-వైశ్య వర్గాలు మాధవికి దన్నుగా నిలిచాయి. వైసీపీ అభ్యర్థి రజనీని వైశ్య కార్పొరేటర్ బుజ్జి, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైర క్టర్ సిరిపురపు శ్రీధర్ ఇద్దరే పోలింగ్ బూత్‌ల వద్ద ట్కధై ర్యంగా ఎదుర్కొని, ఆమెతో ఘర్షణ పడటం విశేషం. గత ఎన్నికల్లో కూడా కమ్మనేతలు మాయమయిపోగా, పోలింగ్-కౌంటింగ్‌కేంద్రం వద్ద బ్రాహ్మణనేత ఒక్కరే నాటి అభ్యర్థి మద్దాలి గిరికి దన్నుగా ఉండటం ప్రస్తావనార్హం.

తాజాగా ఒక పోలింగ్‌బూత్‌లో వైసీపీ ఎమ్మెల్యే మద్దాలి గిరిని.. కమ్మ మహిళలు ఏకమై తరిమికొట్టగా, టీడీపీ కమ్మ నేతలెవరూ అక్కడ కనిపించకపోవడం మరో ఆశ్చర్యం. ఇలా ఉమ్మడి గుంటూరు జిల్లాలో కాపులంతా ఒక్కతాటిపై నిలిచి, టీడీపీ అభ్యర్థుల విజయానికి సహకరించడం, కొత్త కుల సమీకరణకు దారితీసింది. ఫలితంగా కమ్మ-కాపు ఏకీకరణకు బీజం పడినట్టయింది. నిజానికిది ఊహించని పరిణామమే.

ఇక ప్రకాశం-నెల్లూరులో కూడా కాపులు, టీడీపీ అభ్యర్థులకు మనస్ఫూర్తిగా పనిచేయడం కొత్త పరిణామం. ప్రకాశం జిల్లాలో కమ్మ అభ్యర్థులకు కాపులు పూర్తి స్థాయిలో దన్నుగా నిలవడం విశేషం. ఉభయ గోదావరి జిల్లాల్లో అయితే.. దాదాపు ఏకపక్షంగానే కాపులు, టీడీపీ-బీజేపీ వైపు మొగ్గినట్లు కనిపించింది. జనసేనాధిపతి పవన్ పోటీచేసిన పిఠాపురంలో అయితే, జనసేన కంటే టీడీపీనే ఆయన విజయం కోసం ఎక్కువగా పోరాడింది.

అటు రాయలసీమలోనూ, బలిజలు టీడీపీ వైపు ఏకపక్షంగా మొగ్గుచూపారు. అయితే తిరుపతిలో జనసేన అభ్యర్థి పోలింగ్ చేసుకోవడంలో ఘోరంగా విఫలయ్యారు. ఆయన స్థానిక బలిజ నేతలను కాకుండా, చిత్తూరు నుంచి తెచ్చుకున్న యంత్రాంగంతో పనిచేయించుకోవడమే దానికి కారణమంటున్నారు. అయినప్పటికీ టీడీపీకి చెందిన బలిజ నేతలంతా శ్రీనివాస్ విజయానికి కృషి చేసినట్లు కనిపించింది. ఇక్కడ జనసేనకు క్యాడర్ లేకపోవడం ఒక మైనస్‌పాయింట్.

రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో, బలిజల ప్రభావం దాదాపు 27 నియోజకవర్గాల్లో ఉంటుంది. అక్కడ పాటీడీపీ అభ్యర్థుల విజయం కోసం బలిజలు పనిచేయాలంటూ.. బలిజనాడు కన్వీనర్, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ ఓవి ర మణ, సోషల్‌మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. తిరుపతి వేదికగా బలిజలతో సమావేశాలు నిర్వహించారు. 'ఇది బలిజల ఆత్మగౌరవానికి సంబంధించిన ఎన్నిక. బలిజలను అవమానించిన వైసీపీని ఓడించడం మన బాధ్యత. ఈసారి వైసీపీని ఓడిస్తేనే జగన్‌కు బలిజల విలువ తెలుస్తుంది. బలిజలకు ప్రాధాన్యం ఇచ్చే టీడీపీని గెలిపించాల'ని రమణ బలిజల్లో చైతన్యం రగిలించారు. రాజంపేట బీజేపీ ఎంపి అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డికి బలిజలు దన్నుగా నిలవడంతో, ఆయన మిథున్‌రెడ్డికి తీవ్రస్థాయిలో పోటీ ఇచ్చినట్లు కనిపించింది.

నిజానికి ఇక్కడ రెడ్లు ఎక్కువ సంఖ్యలో వైసీపీ వైపు మొగ్గు చూపగా, బలిజలే బీజేపీ పక్షాన నిలబడ్డారు.

కడప-కర్నూలు-అనంత పురం జిల్లాల్లో కూడా బలిజలు రెండు-మూడు నియోజకవర్గాల్లో మినహా, మిగిలిన చోట్ల టీడీపీ వైపే ఏకపక్షంగా మొగ్గుచూపడంతో.. కాపు,బలిజ-కమ్మ వర్గం ఏకీకరణకు తెరలేచినట్లయింది. ఇక దీనితో ఆ రెండు కులాల మధ్య.. వైరానికి శాశ్వతంగా తెరపడినట్లేనని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# జస్టిస్ ఫర్ ఏబీవీ

(మొదటిపేజీ తరువాయి..)

రాజకీయ నేరస్తుడు, ఒక హంతకుడు వచ్చి నన్ను….., నన్ను ఒక అవినీతి పరుడినని, ఒక దేశ ద్రోహి అని ముద్ర వేస్తే, నేను తలొంచుకుని వెళ్ళిపోతే, నేను మనిషినవుతానా, నడుస్తున్న శవాన్నవుతానా? అంత హీనమైన బ్రతుకూ ఒక బ్రతుకేనా?

సస్పెన్షన్ లో ఉన్నా గానీ, ఏబీవీ పోలీసు ఉద్యోగం మానలేదు. వివేకా హత్య కేసు సీబీఐ కి ఇచ్చాక సంవత్సరం దాటినా ఏమీ పురోగతి లేని దశలో, ఏబీవీ , సీబీఐ డైరెక్టరుకి రాసిన ఉత్తరం బాంబులా పేలింది. తన దగ్గరున్న వివరాలు ఇస్తాను, ఎవరినయినా పంపమని రెండు సార్లు చెప్పినా ఎవరూ రాలేదని, హత్య కేసు ఇంతవరకూ పరిష్కరించలేదని ఒక సీనియర్ పోలీసు అధికారి బహిరంగంగా అనేసరికి సీబీఐ పూర్తి ఆత్మరక్షణలో పడింది.

ఫలితంగా ఏబీవీ వాంగ్మూలం తీసుకోవడం, అటునుంచి అటే పులివెందుల వెళ్లిన సీబీఐ టీం రెండు నెలలు ఆపకుండా చేసిన దర్యాప్తు ఫలితమే వివేకా హత్య కేసు బద్దలవడానికి నాంది. ఏబీవీ ఇంటలిజెన్స్ చీఫ్‌గా ఉండగా సేకరించిన ఐపిడిఆర్ (ఇంటర్నెట్ వాడకం రికార్డు) ఆధారంగానే అవినాష్ రెడ్డి ఎవరెవరితో ఎప్పుడెప్పుడు వాట్సాప్ లో మాట్లాడాడో సీబీఐ నిర్ధారించగలిగింది.

ఎల్వీ సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ రమేష్ కుమార్, పీవీ రమేష్ లతో జగన్ ఆడుకున్న తీరు చూసి ప్రభుత్వ ఉద్యోగులంతా బేజారైన సమయంలో, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, రంగనాయకమ్మ, అయ్యన్న పాత్రుడు ల మీదకు పోలీసులను వేట కుక్కల్లా వదిలిన సమయంలో, శుక్రవారం వచ్చిందంటే బుల్డోజర్లు ఎవరి ఇంటి మీదకు వస్తాయో అని వణికే సమయంలో, అత్యంత శక్తివంతుడైన ఒక ఫ్యాక్షనిస్టు మీద ఏబీవీ తొడ గొట్టిన వైనం నిరాశలో కూరుకుపోయిన లక్షలాది మందిలో ఒక ధైర్యాన్ని, ఒక పోరాట పటిమను నిలబెట్టింది. ఫర్వాలేదు, పోరాడి నిలవొచ్చు అనే ఒక ఆశా కిరణం ఏబీవీ రూపంలో కనిపించింది.

అందుకే ఈ రోజు ఏబీవీ కోసం ఇంత మంది తపిస్తున్నారు. ఒక్క రోజు ముగియకముందే 15,000 మంది ఆన్లైన్లో దేశ విదేశాలనించి # JusticeforABV అంటూ మొదలెట్టిన కాంపెయిన్ కి మద్దతు పలికారు. ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఇంత ప్రజా మద్దతు అసాధారణం.

ఇది ఏబీవీ గొప్ప కాదు. అయన చూపిన తెగువ, ఆ తెగువ వెనుక ఉన్న నిజాయితీ, ధైర్యం ల గొప్ప. ఆ విలువలకి సమాజంలో, ప్రజల్లో ఈ మాత్రం విలువ ఉండటం ఎంతో సంతోషించతగ్గ విషయం. అంతా చెడిపోయారు అనే నిస్పృహ నుంచి ఒక ఊరట. అందుకే ఏబీవీ ఒక ప్రజా డీజీపీ!

# హిందూ ధర్మ పరిరక్షకులకే ఓటేయండి

- తొమ్మిది అంశాల్లో అభిప్రాయాలు వెల్లడిరచాలి
- ధార్మిక సంస్థలు, సాధు సంతుల తీర్మానం
- కాశీలో హిందూ సంస్థల సమావేశం

వారణాసి, మహానాడు: సనాతన హిందూ ధర్మ సంస్కృతికి సంబంధించిన ఐదు ప్రముఖ ధార్మిక సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా కాశీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికలలో హిందూ ధర్మానికి అనుకూలంగా వ్యవహరించే రాజకీయ పార్టీల అభ్యర్థు లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, అఖిల భారతీయ సంత్ సమితి, అఖిల భారతీయ అఖండ పరిషత్, గంగా మహాసభ, కాశీ విద్వత్ పరిషత్‌ల ఆహ్వానాన్ని పురస్కరించుకుని దేశం మొత్తం నుంచి వచ్చిన 1500 మంది సాధువులు, సంత్‌లు, మఠాధిపతులు, పీఠాధిపతులు, మహా మండలేశ్వరులు, మొత్తం 127 సాంప్ర దాయాలకు చెందిన ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు. ఎన్ని కలలో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థులు దిగువ తెలుప బడిన తొమ్మిది అంశాల విషయంలో తమ అభిప్రాయాలను వెల్లడిరచాలని కోరారు. హిందూధర్మాన్ని రక్షించే వారికే ఓటు వేయాలని సాధు సంతుల సమావేశాలలో తీర్మానించారు.

### ఆర్టికల్ 30 మార్చాలి

(1)భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 30 మార్చాలని, దాని ప్రకారం మైనారిటీ విద్యా సంస్థలలో తమ మతానికి సంబంధించిన అంశాలను బోధించుకోవచ్చు కానీ, హిందూ సంస్థలు నడిపే ప్రభుత్వాలు, నడిపే విద్యాసంస్థలలో హిందూ ధర్మానికి సంబంధించిన పాఠ్యాంశాన్ని బోధించడానికి వీలు లేదు. ఈ విషయంలో అందరికీ సమానమైన హక్కు లు ఉండాలి. హిందూ ధర్మం, సంస్కృతీ, సాంప్రదాయాలకు సంబంధించిన వారు విద్యాసంస్థలను నడుపుకునే వీలు కలిగించి ప్రభుత్వం వారికి సకల సదుపాయాలు కలిగించాలి.

### వక్ఫ్‌బోర్డు చట్టాన్ని రద్దు చేయాలి

(2)1995 వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేయాలి. వక్ఫ్ బోర్డు అక్ర మంగా ఆక్రమించుకున్న భూములు, ఆస్తులు తిరిగి మఠ మందిరాలకు, దేవాలయాలకు అప్ప జెప్పాలి. (3)రాజ్యాంగ పరంగా ఒక చట్టం తీసుకువచ్చి మఠ మందిరాలు దేవాలయాల ఆస్తులను, భూములను, మాన్యాలను ఆయా దేవాలయ సంస్థ లకు, మఠ మందిర సంస్థలకు అప్పజెప్పాలి.(4) కేంద్ర పర్యాటక శాఖలో తీర్థ క్షేత్ర యాత్రా ప్రబంధ సంస్థను ఏర్పాటు చేసి తీర్థ యాత్రలను ప్రోత్సహించాలి. భక్తులకు సకల సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.

### లవ్ జిహాద్‌లకు కఠినచట్టం తేవాలి

(5)లవ్ జిహాద్ పేరు మీద చేస్తున్న వివాహాలను, వివాహానంతర మత మార్పిడులను, హింసా కాండను ఎదుర్కోవడానికి, దోషు లను కఠినంగా శిక్షించడానికి కఠినమైన చట్టం తేవాలి. (6) దేశంలో ఉన్న ప్రతిపౌరుడికి సమానమైన చట్టం ఉండాలి. కామన్ సివిల్‌కోడ్ వెంటనే అమలు పరచాలి. అక్రమ చొరబాటు దారులను గుర్తించి వెనుకకు పంపించాలి. (7) మతమార్పిడు లను అరికట్టి నిషేధించే చట్టం తేవాలి. ఏద్కైన కారణం చేత మతం మారిన వారికి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ తీసివేయాలి. (8) హిందూ దేవాలయాలలో పనిచేస్తున్న అన్యమతాల వారిని తొలగించాలి. అన్య మతము ఇమాంలకు, పాస్టర్లకు ఇచ్చినట్టే దేవాలయాలలో పనిచేసే అర్చకులకు, పూజారులకు తగిన గౌరవ వేతనం ఇవ్వాలి.

### సాధుసంతుల రక్షణకు చట్టం తేవాలి

(9) సాధువులు, సంత్‌ల కోసం ఒక "సంత్ సేవా ప్రకల్పం" ఏర్పాటు చేయాలి. హిందూ ధర్మాన్ని కాపాడే వారి రక్షణ ప్రభుత్వాలే చూసు కోవాలి. సాధుసంతుల రక్షణ, పోషణ కోసం ఒక వ్యవస్థీకృత చట్టం తీసుకురావాలని కోరారు.

ఈ సమావేశంలో అఖిల భారతీయ సంత్ సమితి కేంద్రీయ మహా మంత్రి స్వామి జితేంద్రానంద సరస్వతి మహారాజ్, అఖిల భారతీయ అఖండ పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్రపురి మహరాజ్, అఖిల భారతీయ సంత్ సమితి అధ్యక్షుడు జగద్గురు అవిచల్ దేవాచార్యజీ మహ రాజ్, విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యదక్షుడు ఆలోక్ కుమార్ జీ, గంగా మహాసభ సంఘటన కార్యదర్శి గోవింద శర్మాజీ, కాశీ విద్వత్ పరిషత్ కార్యదర్శి రామనారాయణ ద్వివేది పాల్గొన్నారు.



## జూనియర్ మోడల్ విజేతగా చిహ్నిక

- గాజువాక బాలిక ఘనత
- అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

అమరావతి: తెలుగమ్మాయి చిహ్నిక జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ విజేతగా నిలిచింది. కేరళలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తరపున పోటీలో పాల్గొన్న గాజువాకకు చెందిన చిహ్నిక ఈ ఘనత సాధించింది. ప్రిన్సెస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా నిలిచింది. త్వరలో జరగనున్న అంతర్జా తీయ స్థాయి పోటీలకు ఎంపికైం ది. చిహ్నిక గతంలోనూ అనేక పోటీల్లో బహుమతుల కైవసం చేసుకుంది.



## సింగపూర్‌లో భారీగా కరోనా కేసులు

సింగపూర్‌లో కరోనా మళ్లీ విజృంభిస్తోంది. ఈ నెల 5వ తేదీ నుంచి 11 వరకు 25,900 కేసులు నమోదయ్యాయి. దీంతో ప్రజలంతా మాస్కులు ధరించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం వేవ్ ప్రారంభ దశలో ఉందని.. రానున్న 2-4 వారాల్లో భారీగా కేసులు నమోదవుతాయని అంచనా వేస్తోంది. రోజుకు 250 మంది ఆస్పత్రుల్లో చేరుతుండగా.. 60 ఏళ్లు పైబడిన వారు, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారు అదనపు డోస్ టీకా తీసుకోవాలని ప్రభుత్వం సూచిం చింది.

## తమిళనాడులో వర్షాలు..
# రెడ్ అలర్ట్ జారీ

తమిళనాడు, మహానాడు: తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేప థ్యంలో ఆదివారం నుంచి మంగళవారం మధ్య ఆ రాష్ట్రానికి వాతా



వరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కన్యాకుమారి, టెన్ కాశీ, కోయం బత్తూరు, తంజావూర్, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. సేలం, ధర్మపురి, తిరుపూర్, నీలగిరి జిల్లాల్లో ఇవాళ, రేపు భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## ఎయిర్ ఇండియా విమానం
# ఇంజన్‌లో మంటలు

హైదరాబాద్, మహానాడు: బెంగళూరు నుంచి కొచ్చి వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఇంజిన్‌లో మంటలు వ్యాపించాయి. దాంతో బెంగళూరు కెంపెగౌడ విమానాశ్ర యంలో అత్యవసర ల్యాండిరగ్ చేసి మంటలను ఆర్పివేశారు. మొత్తం 179 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందిని సురక్షితంగా తరలించారు.





## ధ్వజస్తంభానికి ఉపయోగించేది ఈ చెట్టునే

దేవాలయ ధ్వజస్తంభానికి నారేప చెట్లను ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ చెట్టు అధికంగా పాపికొండల్లో లభ్యమవుతుంది. ఇక్కడ నుంచి వేరువేరు ప్రాంతాలకు ధ్వజస్తంభాల కోసం తరలిస్తుంటారు. అన్ని చెట్లలో కంటే నా రేప వృక్షానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ కర్ర ఎండకు ఎండిన వానకు తడిసిన ఏ మాత్రం చెక్కుచెదరదు. ప్రకృతి విపత్తులు తలెత్తిన తట్టుకొని దశాబ్దాల పాటు అలాగే ఉంటుంది. ఈ చెట్టును తరలించడానికి అటవీ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.





జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024




## తప్పు చేసిన ఏ అధికారి తప్పించుకోలేడు

- డాక్టర్ లోకేష్‌ను పరామర్శించిన టీడీపీ నేతలు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

**విజయవాడ:**
గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో అమెరికా సిటిజన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ లోకేష్ పై సీఎం భద్రత సిబ్బంది దాడి చేయడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. సీనియర్ లాయర్ గూడపాటి లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మీడియా ఇన్చార్జ్ దారపనేని నరేంద్ర ఇతర నేతలతో కలిసి, విజయవాడలోని ఎల్ఐసి కాలనీలోని డాక్టర్ లోకేష్ స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి జరిగిన ఘటన పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా దేవినేని ఉమా మీడియాతో మాటా ్లడుతూ.. గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో డాక్టర్ లోకేష్ పై 20 మంది పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించిన తీరు దుర్మార్గం. ఎయిర్ పోర్టులో డాక్టర్ లోకేష్‌ని గుర్తు పట్టిన వైసీపీ నాయకులు సీఎం సెక్యూరిటీకి సమాచారం అందించారు.

ఒక సీనియర్ డాక్టర్, అమెరికా సిటిజన్‌ను మ్యాన్ హ్యాండిల్ చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి. ఏ రాజకీయ నాయకుడి డైరెక్షన్‌లో, సీఎం సెక్యూరిటీ అధికారులు ఈ పనిచేశారో స్పష్టం చేయాలి. అమెరికన్ సిటిజన్ అయినా మాతృభూమిపై ప్రేమతో ఇక్కడ జరుగుతున్న దోపిడీ, అరాచకాలపై సోషల్ మీడియాలో స్పందించినందుకే కక్ష కట్టారు. పేరుపొందిన ప్రఖ్యాత వైద్యులు, ఎన్నో సేవా కార్యక్రమా లను చేసిన వ్యక్తి డాక్టర్ లోకేష్. జగన్మోహన్ రెడ్డి లండన్ వెళ్తూ కూడా చేస్తున్న అరాచకాలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఎవరి ప్రోత్సాహం, ప్రోద్బలంతో ఈ పనులు జరిగాయి ? తక్షణమే బాధ్యులైన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి. ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తాం. తప్పు చేసిన ఏ అధికారి తప్పించుకోలేడు.



## సుందరయ్య జీవితం యువతకు ఆదర్శప్రాయం

- కార్పొరేట్లకు దాసోహం అంటున్న పార్టీలు
- నేతలే కాదు.. ప్రభుత్వ విధానాలు మారాలి
- సమాజ మార్పుకు కమ్యూనిస్టులు పోరు ఆగదు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

**విజయవాడ, మహానాడు:**
కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సీపీఎం, సీఐటీ యూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు పాల్గొని నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శ ప్రాయమన్నారు. నేటి రాజకీయాలు అవినీతిమయమై బీజేపీ, వైసీపీ, టీడీపీలు కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నాయన్నారు. నేతలే కాదు, ప్రభుత్వ విధానలు మారాలని ఆకాం క్షించారు. సమాజ మార్పుకు కమ్యూనిస్టులు పోరు ఆగదన్నారు. ఈ కార్యక్ర మాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, కే.శ్రీదేవి, సీపీఎం నేతలు బి.రమణరావు, కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, పీర్ సాహెబ్, వై.సుబ్బారావు, నాగేశ్వరరావు, లక్ష్మణ, టి.శ్రీను, వెంకటేశ్వర రెడ్డి, నిజాముద్దీన్ కార్మిక నేతలు సుధాకర్, మురళి, భూలోకం పాల్గొన్నారు.



## పిడుగులు పడే సమయంలో
## అర్జున ఫల్గుణ అని అని ఎందుకంటారు?

వర్షం వచ్చి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే సమయంలో మనకు కలిగే భయం తీరడానికి అర్జునుడికి ఉన్న పది పేర్లు పెద్దలు చదువుకోమంటారు. వీటి వెనుక భారత కథ ఇది. విరాటనగరంలో పాండవుల అజ్ఞాతవాసం పూర్తి కాబోతున్న సమయం.

ఉత్తర గోగ్రహణ సందర్భం .ఆయుధాల కోసం ఉత్తర కుమారుడితో కలిసి బృహన్నల (అర్జునుడు) శమీ వృక్షం దగ్గరికి వస్తాడు. కౌరవులను ఎదుర్కోవడానికి ఉత్తర కుమారుడు భయ పడుతుంటే తన పది పేర్లు చెప్పి అతని భయం పోగొట్టి విశ్వాసం కలిగిస్తాడు. ఆ పది పేర్లు ఇవి: అర్జునః, ఫల్గునః, పార్థః కిరీటి, శ్వేత వాహనః భీభత్సో, విజయో, కృష్ణః, సవ్యసాచి,ధనంజయః, ఈ నామాలకు అర్థాలు ఇవి: అర్జునుడు అంటే తెల్లని వాడు.

ఫల్గుణుడు అంటే ఫల్గుణ నక్షత్రంలో, మాసంలో పుట్టిన వాడు. పృథ( కుంతీదేవి) కుమారుడు కనుక పార్థుడు. యుద్ధంలో అతనికి కిరీటం( కీర్తి) బాగా ప్రకాశిస్తుంది కనుక కిరీటి. తెల్లని గుర్రాలు పూన్చిన రథం కలవాడు కనుక శ్వేత వాహనుడు .అతను యుద్ధం చేసే రీతిని బట్టి బీభత్సుడు. ఎప్పుడూ విజయం అతడినే వరిస్తుంది కనుక విజయుడు. మిక్కిలి ఆకర్షణీయమైన వాడని తండ్రి పెట్టిన పేరు కృష్ణుడు. కుడిచేత్తోనే కాదు ఎడమచేత్తో కూడా ధనస్సును వేయగలడు కనుక సవ్యసాచి .ధనం మీద మోజు లేదు కనుక ధనంజయుడు. ఈ పది పేర్లు వాటి అర్థాలు చెప్పుకుంటే ఏ భయమైనా తీరిపోతుంది.


## జూన్ 1 నుంచి యాదాద్రిలో సంప్రదాయ దుస్తులతో ఆర్జిత పూజలు

యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అధికారులు ఓ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. యాదాద్రి పంచనారసింహుల దైవారాధనల్లో (ఆర్జిత పూజలు) పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని, ఈ ఆచారాన్ని జూన్ 1వ తేదీ నుంచి ఆచరణలోకి తెస్తున్నట్లు ఆలయ ఈవో ఎ.భాస్కర్‌రావు తెలిపారు.

ఆర్జిత పూజలతో పాటు బ్రేక్ దర్శనానికి వెళ్లే భక్తులు కూడా సంప్రదాయ దుస్తులతో రావాలని ఆయన సూచించారు.మరోవైపు సీనియర్ సిటిజన్లకు ప్రతి మంగళవారం ఉచితంగా దైవదర్శనం చేసుకునే అవకాశాన్ని జూన్ నుంచి అమలులోకి తెస్తున్నట్లు ఈవో భాస్కర్ రావు తెలిపారు.

సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు గంటపాటు ఈ దర్శనాలు ఉంటాయని వెల్లడించారు. భక్తులంతా ఈ విషయాలు దృష్టిలో ఉంచుకుని పైన చెప్పినట్లుగా వచ్చి ఆలయ సిబ్బందికి సహకరించాలని ఈవో కోరారు.

మరోవైపు వేసవి నేపథ్యంలో రోజురోజుకు యాదాద్రికి పోటెత్తుతున్న భక్తుల సంఖ్య పెరుగుతోంది. సెలవుల నేపథ్యంలో కుటుంబంతో కలిసి పెద్ద ఎత్తున భక్తులు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి తరలివస్తున్నారు.











## లోకేష్.. భలే నచ్చావ్!

కరడు కట్టిన మీ నాయన అభిమానిగా అసలు నిన్ను ఎందుకు అభిమానించాలి అని అనుకునే వాళ్లలో ఒకప్పుడు నేనూ ఒకణ్ణి..!

అసలు ఒకప్పుడు అభిమాన నాయకుడి కొడుకుగా నీకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పాలి అన్నా వెతికి వెతికి ఫోటో పోస్ట్ చెయ్యాల్సిన పరిస్థితి..

కానీ భలే రాటు తేలావు..భలే మార్పు చెందావు..

అసలు నువ్వు అడిగితే నాయుడు గారు ఆయన ఓటమి ఎరుగని సీటు ఇవ్వనంటారా?

నువ్వు కోరితే బాలయ్య మామ, నువ్వు రంగంలోకి దిగు అల్లుడూ అంటూ హిందూపూర్‌ని నీకు వదలనంటాడా?

అయినా పులులు..సింహాలు అంటూ కుల కలరింగ్ ఇచ్చే సిల్లీ కొడుకుల్లా సేఫ్ ప్లేస్ చూసుకోకుండా..

1985 తర్వాత అస్సలు గెలవని స్థానాన్ని ఎంచుకుని నీకు గుండె ధైర్యం ఎక్కువని ప్రూవ్ చేసావ్..

తొలిసారి ఓటమి పలకరించినా తొణకక, బెణకక నిలబడ్డావ్..

వెనకడుగు వెయ్యకుండా..వెనుతిరగకుండా కుంభ స్థలాన్ని కొట్టాలని భీష్మించి మళ్ళీ అదే స్థానం నుంచి బరిలో నిలిచావ్.

సర్వే లెక్కలు చూస్తున్నప్పుడు..ఎక్సిట్ పోల్స్ వార్తలు వింటున్నప్పుడు, నీ గెలుపు ఖాయం అన్న విషయం సుస్పష్టం..అదీ భారీ మెజారిటీతో.

ఒక్కటి మాత్రం నిజం ఒక చోట ఓడిపోయాక, గెలిచిన చోటు నుంచి బరిలో నిలవాలి అనుకోవడం సేఫ్ గేమ్ అవుతుంది..

కానీ ఓడిన చోటు నుంచే గెలిచి చూపించడం నిజమైన నాయకత్వ లక్షణం అనిపించుకుంటుంది..

అందుకే నచ్చావ్..నా । అభిమాన నాయకుడి కొడుకుగా మాత్రమే కాదు..

భావితరాలుఅభిమానించే అభిమాన ప్రజా నాయకుడిగా..

పసుపు జెండాను భుజాలపై మోసే, పసుపు సైన్యాన్ని నడిపించే రథ సారధిగా నచ్చావ్ ..భలే అంటే భలే నచ్చావ్.

- ఆర్.శివప్రసాద్

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024



# నాభి విజ్ఞానం

మన బొడ్డు బటన్ (నాభి) అనేది మన సృష్టికర్త మనకు అందించిన అద్భుతమైన బహుమతి. 62 ఏళ్ల వ్యక్తికి ఎడమ కంటికి చూపు సరిగా లేదు. అతను రాత్రిపూట ప్రత్యేకంగా చూడలేడు మరియు అతని కళ్ళు మంచి స్థితిలో ఉన్నాయని కంటి నిపుణులు చెప్పారు, కానీ ఒకే సమస్య ఏమిటంటే అతని కళ్ళకు రక్తాన్ని సరఫరా చేసే సిరలు ఎండిపోయాయి మరియు అతను మళ్లీ చూడలేడు.

సైన్స్ ప్రకారం, గర్భం దాల్చిన తర్వాత సృష్టించబడిన మొదటి భాగం బొడ్డు బటన్. ఇది సృష్టించబడిన తర్వాత, అది బొడ్డు తీగ ద్వారా తల్లి మావికి కలుస్తుంది.

మా బొడ్డు బటన్ ఖచ్చితంగా అద్భుతమైన విషయం! సైన్స్ ప్రకారం, ఒక వ్యక్తి మరణించిన తర్వాత, బొడ్డు బటన్ ఇప్పటికీ 3 గంటల పాటు వెచ్చగా ఉంటుంది, దీనికి కారణం ఒక స్త్రీ బిడ్డను గర్భం దాల్చినప్పుడు, ఆమె బొడ్డు బటన్ పిల్లల బొడ్డు బటన్ ద్వారా బిడ్డకు పోషణను అందిస్తుంది. మరియు పూర్తిగా ఎదిగిన బిడ్డ 270 రోజులు = 9 నెలల్లో ఏర్పడుతుంది.

మన సిరలన్నీ మన బొడ్డు బటన్‌తో అనుసంధానించబడి ఉండటం వల్ల ఇది మన శరీరానికి కేంద్ర బిందువుగా మారుతుంది. బొడ్డు బటన్ అంటే ప్రాణం!

"PECHOTI బొడ్డు బటన్ వెనుక ఉంది, దానిపై 72,000 ప్లస్ సిరలు ఉన్నాయి. మన శరీరంలో ఉన్న రక్త నాళాల మొత్తం భూమి చుట్టుకొలతకు రెండు రెట్లు సమానం.

బొడ్డు బటన్‌కు నూనెను పూయడం వల్ల కళ్లు పొడిబారడం, కంటి చూపు సరిగా లేకపోవడం, ప్యాంక్రియాస్ పై లేదా కింద పని చేయడం, మడమలు మరియు పెదవులు పగిలిపోవడం, ముఖం మెరిసిపోవడం, మెరిసే జుట్టు, మోకాళ్ల నొప్పులు, వణుకు, నీరసం, కీళ్ల నొప్పులు, పొడి చర్మం వంటి వాటిని నయం చేస్తుంది.

కళ్లు పొడిబారడం, కంటి చూపు మందగించడం, గోళ్లలో ఫంగస్, మెరిసే చర్మం, మెరిసే వెంట్రుకలకు నివారణ

రాత్రి పడుకునే ముందు, మీ బొడ్డు బటన్‌లో 3 చుక్కల స్వచ్ఛమైన నెయ్యి లేదా కొబ్బరి నూనెను వేసి, మీ బొడ్డు చుట్టూ 1 మరియు అర అంగుళం విస్తరించండి.

మోకాళ్ల నొప్పులకు రాత్రి పడుకునే ముందు, మీ బొడ్డు బటన్‌లో 3 చుక్కల ఆముదం వేసి, మీ బొడ్డు చుట్టూ 1 మరియు అర అంగుళం విస్తరించండి.

వణుకు మరియు నీరసం కోసం, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం, పొడి చర్మం రాత్రి పడుకునే ముందు, మీ బొడ్డు బటన్‌లో 3 చుక్కల ఆవాల నూనె వేసి, మీ బొడ్డు చుట్టూ 1 మరియు అర అంగుళం విస్తరించండి.

### మీ బొడ్డు బటన్‌లో నూనె ఎందుకు వేయాలి?

మీ బొడ్డు బటన్ ఏ సిరలు ఎండిపోయాయో గుర్తించి, దానికి ఈ నూనెను పంపుతుంది కాబట్టి వాటిని తెరవండి.

శిశువుకు కడుపునొప్పి వచ్చినప్పుడు, మేము సాధారణంగా ఇంగువ (హింగ్) మరియు నీరు లేదా నూనెను కలిపి, నావల్ చుట్టూ అప్లై చేస్తాము. నిమిషాల్లో నొప్పి నయమవుతుంది. చమురు అదే విధంగా పనిచేస్తుంది.

ప్రయత్నించు. ప్రయత్నించడం వల్ల నష్టమేమీ లేదు.

మీరు మీ మంచం పక్కన అవసరమైన నూనెతో ఒక చిన్న డ్రాపర్ బాటిల్‌ను ఉంచవచ్చు మరియు నిద్రపోయే ముందు నాభిపై కొన్ని చుక్కలు వేసి మసాజ్ చేయవచ్చు. ఇది ప్రమాదవ శాత్తు స్పిల్‌ను పోయడం మరియు నివారించడం సౌకర్యంగా ఉంటుంది. చాలా మంచి స్నేహితుడి నుండి అందుకున్న ఈ విలువైన మరియు చాలా ఉపయోగకరమైన సమాచారాన్ని నేను ఫార్వార్డ్ చేస్తున్నాను. ఇది నిజంగా అద్భుతమైనది. స్నేహితుడికి కోటి కృతజ్ఞతలు. స్నేహితులతో పంచుకున్నందుకు సంతోషంగా ఉంది.

- డా. అజయ్ దూబే
సహాయ ఆచార్యులు
MDNIY ఆయుష్ మంత్రిత్వ శాఖ



# నలగని ఇస్త్రీ చొక్కాలు.. పెత్తనం కోసం పరితపిస్తున్నాయ్!

పసుపు జెండా ఆకాశాన ఎగిరే సమయాన
విజయోత్సవాలు కన్న ముందు
కార్యకర్తల బంగారు భవిష్యత్‌కి
ప్రణాళిక సిద్ధం చెయ్యండి.

మరల
పొరలు కప్పుకున్న స్వార్థనాగులెన్నో
ఆధిపత్యం కోసం విషం జిమ్మటానికి సిద్ధమవుతున్నాయి

చెమట చుక్కలతో తడిసిన చొక్కాలు ఆరకముందే
నలగని ఇస్త్రీ చొక్కాలు పెత్తనం కోసం
పరితపిస్తున్నాయిజి

గంజి తాగి జెండా మోసెటోడు ఒకడైతే
అదే గేంజిని తమ ఖద్దరుకు వాడేటోడు మరొకడు

దమ్ముగా బూత్‌ల్లో నిలబడి
ఓటు వెయ్యించినోడు చివరి వరుసలో
బూతు రాజకీయాలు చేసేటోడు
ముందు వరుసలో

ఇకనైన
ఏళ్ల తరబడి జెండా మోసే
కార్యకర్తల కష్టం
నాయకుల కుర్చీ కోడుల క్రింద
నలిగిపోకూడదుజి
స్వార్థ రాజకీయాలకు స్వస్తిపలికి

జెండా మోసిన
ప్రతి సామాన్య కార్యకర్తని
కష్ట కాలంలో కాడెద్దులులా
పార్టీ బరువును
తమ భుజాలపై వేసుకున్న గ్రామ స్థాయి నాయకత్వాన్ని గుర్తించండి.

- కాకర్ల సత్యేంద్ర ప్రసాద్
కొవ్వూరు నియోజకవర్గం - టీడీపీ

### మళ్ళా తయారైపోతున్నారు...

బీరువాలో దాచిన ఖద్దరు చొక్కాకి గంజి బిర్రుగా పెట్టి ఇస్త్రీ చేయించి బయలుదేరుతున్నారు..

తెలుగుదేశం గెలవబోతుంది అనగానే..
ఈ ఐదేళ్ళు ఇళ్ళలో నిద్రపోయిన వాళ్ళు,
పార్టీని సమర్థిస్తూ ఒక్క పోస్టు పెట్టని వాళ్ళు,
వైకాపాని విమర్శించడానికి ఉచ్చపోసుకున్న వాళ్ళు..
400రూ పసుపు గులాబీల బొకేలతో తయారైపోయారు...
కొత్త నాయకుల ముందు మేరుమానం కోసం..
గతంలో తవ్విన గోతులను మర్చిపోయి..
మళ్ళా తయారైపోతున్నారు..
బాబు గారూ.. బహుపరాక్!

# తిరుమల కొండపై రూమ్ దొరకడం లేదా?

పిల్లలకు ఎండాకాలం సెలవులొచ్చాయి. దానితో అంతా సకుటుంబ సపరివార సమేతంగా, తిరుమలకు వెళ్లి వెంకన్న దర్శనం కోసం పడిగాపులు కాస్తున్నారు. కొన్ని వేలమందికి గదులు దొరకడం లేదు. దానితో వారికి కొండపైన బస్టాపులు, పార్కులే గదులుగా మారాయి. అయితే తిరుపతిలో భక్తులకు సేదతీర్చే సత్రాలు, ఇతర సదుపాయాలున్నాయని ఎంతమందికి తెలుసు?

### తిరుమల శ్రీవారి దర్శనం ఒకెత్తు..

అక్కడ వసతి మరో ఎత్తు..
కేశఖండనం, నామకరణం, పెళ్లి తదితర ఫంక్షన్లకు వెళ్తే.. ఏం చేయాలో తెలియదు,
ఎక్కడ తల దాచుకునే వసతి దొరుకుతుందో తెలియదు.. టీటీడీ కేటాయించే సత్రాల్లో గదుల కేటాయింపు మరో అర్థంకాని బ్రహ్మపదార్థం..
రాజకీయంగా పలుకుబడి కలిగిన వారికి, ఆర్థికంగా బలవంతులకు, సెలబ్రిటీలకు, అధికారులు, పోలీసులు, ప్రెస్.. ఇలా ఎందరికో ప్రాధాన్యమిచ్చిన తర్వాత, చివరాఖరుకు సామాన్యులకు శ్రీవారి కరుణా కటాక్షాలు లభిస్తాయి. దీంతో వసతి దొరక్క అనేక మంది భక్తులు ఆ ఆవరణలోనే గాలికి పడుకుని ఉండే సీన్లు అనేకం..

అక్కడ పలు మతాలకు చెందిన, కులాలకు చెందిన సత్రాలున్నాయిూ అవి ఆదరిస్తాయి,
తలదాచుకునే చోటు చూపిస్తాయి అయితేూ?
వాటిని కంటాక్ట్ చేయడం ఎలా..?
ఇదుగో మఠాలు, సత్రాలు, నంబర్లు .
కాకపోతే కాస్త ముందే సంప్రదించండి
రిజర్వ్ చేసుకొండి
ఆ స్వామి కొలువైన ప్రాంగణంలో మీ కార్యక్రమాలు నిర్విఘ్నంగా నెరవేర్చుకొండి
ఇవిగో నంబర్లు, పేర్లు .

మనకు తిరుమలలో వసతి దొరికే ప్రాంతాలు, వాటి ఫోన్ నంబర్లు:



Mool Mutt Ph:0877-2277499.
Pushpa Mantapam Ph:0877-2277301.
Sri Vallabhacharya Jee Mutt Ph:0877-2277317.



Uttaradhi Mutt (Tirupati) Ph-0877-2225187.
Shree Tirumala Kashi Mutt Ph-0877-2277316.
Sree Raghavendra Swamy Mutt Ph-0877-2277302.
Sri Vaykhanasa Divya Siddanta Vivardhini Sabha Ph:0877-2277282.
Sri Kanchi Kamakoti Mutt Ph:0877-2277370.
Sri Pushpagiri Mutt Ph-0877-2277419.
Sri Uuttaradi Mutt Ph-0877-2277397.
Udupi Mutt Ph-0877-2277305.
Sri Rangam Srimad Andavan Ashramam Ph:0877-2277826.

Sri Parakala Swamy Mutt Ph:0877-2270597,2277383.
Sri Tirupati Srimannarayana Ramanuja Jeeyar Mutt Ph:0877-2277301.
Sri Sringari Saradha Mutt Ph:0877-2277269,2279435.
Sri Ahobita Mutt Ph:0877-2279440.
Sri Tirumala Kashi Mutt phone : 222 77316
Udipi Mutt Ph:0877 222 77305

Sri Sri Sri Tridandi Ramanujajeeyar Mutt Ph:0877 222 77301)
Sri Kanchi Kamakoti Peetam Mutt/ Sarva Mangala Kalyana Mandapam Ph:0877 222 77370)
Sri Vallabhacharya Mutt phone : 222 77317
Mantralaya Raghavendra Swami Mutt/ Brindavanam Ph:0877 222 77302
Arya Vysya Samajam S.V.R.A.V.T.S Ph:0877 222 77436
Srirangam Srimad Andavan Ashram Ph:0877 222 77826



Sri Vaikhanasa Ashram Ph:0877 222 77282
Sri Ahobila Mutt Ph:0877-2279440
Sri Sringeri Shankara Mutt/ Sarada Kalyana Mandapam Ph:0877 222 77269
Motilal Bansilal Dharmasala Ph:0877 222 77445
Hotel Nilarama Choultry Ph:0877 222 77784
Sri Srinivasa Choultry Ph:0877 222 77883
Sri Hathiramji Mutt Ph:0877 222 77240
Karnataka Guest House Ph:0877 222 77238
Dakshina India Arya Vyaya Gubba Muniratnam Charities Ph:0877 222 77245
Sri Sringeri Sankara Nilayam Ph:0877 222 79435
Sri Swamy Hathiramji muttam Ph:0877-2220015



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024

# గాయని జొన్నలగడ్డ మాధవికి బంగారు పతకం

- ప్రదానం చేసిన గణపతి సచ్చిదానందస్వామి
- ధర్మ ప్రచార సేవలపై ప్రశంసలు

మచిలీపట్నం:
మధుర గాయని, లక్ష్మీ పురస్కార గ్రహీత, జొన్నలగడ్డ మాధవికి భగవద్గీత పఠనంపై చేస్తున్న సేవలను గుర్తించి మైసూరు గణపతి సచ్చిదానంద స్వామి బంగారు పతకం, ప్రశంసా పత్రం అందచేశారు. మైసూరు ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో మాధవితో పాటు సిహెచ్.శ్రీదేవి తదితరులను సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారిణిగా ఉంటూ పలు దేవాల యాలు, పాఠశాలల్లో భగవద్గీత శ్లోకాలపై మాధవి ఉపన్యాసాలు ఇస్తున్నారు. విద్యార్థులకు రామాయణ, మహాభారత, మహా భాగవత



కథలను వినిపిస్తున్నారు. ధార్మిక, ఆధ్యాత్మిక అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. బంగారు పతకం అందుకున్న సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ సేవకులు తుర్లపాటి ప్రసాద్‌తో పాటు వివిధ సాహిత్య సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# మేయర్, కార్పొరేటర్ల కిడ్నాప్‌నకు యత్నం

- అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి కాంగ్రెస్ కుట్రలు
- ట్విట్టర్ వేదికగా ఖండించిన మాజీమంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, మహానాడు:
పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఎలాగైనా సరే అవిశ్వాస తీర్మానం నెగ్గాలని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కార్పొరేట ర్లను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమె త్తారు. ఔటర్ రింగ్ రోడ్డుపై 20 కార్లతో వారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, బీఆర్ఎస్ కార్పొరేటర్లపై జరుగుతున్న ఈ దాడిని పార్టీ తర పున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. డీజీపీ, రాచకొండ కమిషనర్ వెంటనే పీర్జాదిగూడ మేయర్, కార్పొరేటర్లకు భద్రత కల్పించాలని కోరారు. ప్రజాస్వామికబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఇలా దాడులకు పాల్పడడం గర్హనీయమని,



ఇలాంటి దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# నిడుముక్కలలో పోలీసు బలగాలతో కవాతు

- ఇరువర్గాలతో డీఎస్పీ సమావేశం
- ప్రశాంతతకు సహకరించాలని సూచన
- శాంతి కమిటీ ఏర్పాటుకు నిర్ణయం

గుంటూరు, మహానాడు:
గుంటూరు జిల్లా తాడికొండ పోలీసుస్టేషన్ పరిధిలోని నిడుముక్కల గ్రామంలో ఆదివారం పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. తుళ్లూరు డీఎస్పీ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. గ్రామంలో రెండువర్గాలతో సమావేశం నిర్వహించారు. తాత్కాలిక ఆవేశాలకు గురికాకుండా శాంతియుతంగా వ్యవహ రించాలని సూచించారు. గ్రామంలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడేందుకు సహక రించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో వివాదాలు జరిగిన కారణంగా ఈ సమావేశం నిర్వహించారు. శాంతి కమిటీ ఏర్పాటుకు కోరగా వారు కొంత సమయం ఇవ్వాలని అడగడంతో మళ్లీ సమావేశం ఏర్పాటు చేస్తామని, అప్ప ట్లోగా కమిటీ ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని



తెలిపారు. సొంత నిర్ణయాలు తీసుకుని వివాదాస్పద పరిస్థితులకు అవకాశం కల్పించకుండా సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడికొండ సి.హెచ్.ప్రభాకర్, పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గురజాల, మాచర్లలో సిట్ బృందం పర్యటన

- కారంపూడి స్టేషన్‌లో రికార్డుల పరిశీలన
- హింసాత్మక ఘటనలు, అల్లర్లపై ఆరా

గుంటూరు, మహానాడు:
గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో ఆదివారం సిట్ అధికారుల బృందం పర్యటించింది. ఎన్నికల ముందు, అనంతరం హింసాత్మక ఘటనల నేపథ్యంలో విచారణ కోసం వారు వచ్చారు. పల్నాడు జిల్లా కారంపూడి పోలీసుస్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. కారంపూడి మండలంలో ఎన్నికల అనంతరం చెలరేగిన అల్లర్లపై నమోద్కెన కేసు వివరాలను పరిశీలించారు. కారంపూడి సీఐ నారాయణ స్వామి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురజాల, మాచర్ల నియోజకవర్గంలో సుమారుగా 400 మందిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. దాచేపల్లి, సత్తెనపల్లి నియోజవర్గాల్లో కూడా సిట్ అధికారుల బృందం పర్యటించనుంది.



# ఆ మొబైల్ ఫోన్లు అన్నీ బ్యాన్

- కేంద్రం సంచలన నిర్ణయం

మొబైల్ ఫోన్ వాడే అందరికీ అలెర్ట్. టెలికం కంపెనీలకు గవర్నమెంట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. సైబర్ క్రైమ్‌లో పాలు పంచుకున్న 28,200 మొబైల్ ఫోన్లపై నిషేధం విధించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఈ



నిర్ణయం అమలులోకి ఉంటుంది. అలాగే మొబైల్ సిమ్ కార్డులకు సంబంధించి కూడా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. సిమ్ కార్డులను రీవెరిఫికేషన్ చేసుకోవాలని సూచించింది. 20 లక్షల మొబైల్ కనెక్షన్లకు రీవెరిఫికేషన్ చేయాలని టెలికాం సంస్థలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది.

ప్రభుత్వం వద్ద డేటా ప్రకారం 28,200 మొబైల్ హ్యాండ్ సెట్స్.. సైబర్ క్రైమ్‌లో ఇన్వాల్వ్ అయ్యాయి. ఈ మొబైల్ హ్యాండ్ సెట్స్‌లో దాదాపు 20 లక్షల నెంబర్లను వినియోగించారు. రీవెరిఫికేషన్ అనంతరం ఈ సిమ్ కార్డులు అన్నింటిపై నిషేధం అమల్లోకి వస్తుంది. ఫోన్లపై కూడా బ్యాన్ పడనుంది.

దేశవ్యాప్తంగా ఉన్న ఈ మొబైల్ హ్యాండ్ సెట్లపై బ్యాన్ వేయాలని టెలికాం కంపెనీలకు టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే 20 లక్షల మొబైల్ కనెక్షన్లకు రీవెరిఫికేషన్ చేయాలని సూచించింది.

డిజిటల్ మోసాల నుంచి పౌరులను రక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ప్రభుత్వం ఇటీవలనే డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టింది . దీని ద్వారా సైబర్ క్రైమ్స్, ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. ఇన్ఫర్మేషన్ ఎక్స్ఛేంజ్, రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్, ఇతర విభాగాల మధ్య కోఆర్డినేషన్ వంటివి ఈ కొత్త ప్లాట్‌ఫామ్ ద్వారా సులభంగా జరపొచ్చు.

టెలికం కంపెనీలు, లా ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ఐడెంటిటీ డాక్యుమెంట్ ఇష్యూయింగ్ అథారిటీస్ ఇలా పలు రకాల విభాగాలు అన్నీ ఈ ప్లాట్‌ఫామ్ కింద లింకై ఉంటాయి. కలిసి పని చేస్తాయి. అందువల్ల సమస్యలను వేగంగా పరిష్కరించే వీలుంటుంది.

- కె.విశ్వనాథ్
(న్యాయవాది)
9603139387




# అవినీతిలో ఆరితేరిన రేవంత్‌రెడ్డి

- తెలంగాణలో మళ్లీ వసూళ్ల రాజ్యం
- హామీలపై కార్యాచరణ లేదు
- బీజేపీ నేత ఈటెల రాజేందర్ ధ్వజం

మిర్యాలగూడ:
రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుతీరి దాదాపు ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ కూడా లేదని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ విమర్శించారు. ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఓట్లు వేయరేమో అన్న భయంతో దేవుళ్ల మీద ప్రమాణం చేసి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని అమలు చేయలేదు.

మహిళలకు 2500, కళ్యాణ్ లక్ష్మితో పాటు తులం బంగారం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు, 4000 పింఛన్ ఏది అమలు కాకపోగా చివరికి మళ్లీ కరెంటు కోతల మొదలయ్యాయి. రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలి పోయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒక పర్మిషన్ కోసం పెట్టుకుంటే ఒక చదరపు అడు గుకు రూ.50 నుంచి రూ.70 ఇస్తే తప్ప పర్మిషన్ రాని దుస్థితి దాపరించిందని ధ్వజ మెత్తారు.

## లంచగొండి ప్రభుత్వం

మళ్లీ మామూళ్ల రాజ్యం మొదల్కొంది. డబ్బులు ఇస్తే తప్ప పనులు జరిగే పరిస్థితి లేదని వాపోతున్నారు. అతి తక్కువ కాలంలోనే అతి ఎక్కువ అవినీతికి పాల్పడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని స్వయంగా మోదీ మాట్లాడే పరిస్థితి వచ్చింది. హెూంమంత్రి కూడా రేవంత్ డబుల్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని చెప్పే పరిస్థితి వచ్చింది అంటే ఈ ప్రభుత్వం ఎంత దుర్మార్గమైన ప్రభుత్వం, ఎంత లంచగొండి ప్రభుత్వం, ఎంత వేధింపులకు పాల్పడుతున్న ప్రభుత్వమో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లా లకు సంబంధించిన పట్టభద్రుల ఎన్నిక జరగబోతోందని, ఎవరు మనవాడు, ఎవరు మంది వాడో, ఎవరు ప్రశ్నించ గలడో, ఎవరు మన సమస్యలపై మాట్లాడగలరో ఆలో చించి బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

# శ్రీశైలంలో ట్రాఫిక్‌తో భక్తులకు నరకం

- వేసవి సెలవుల్లో యాత్రికులతో పెరిగిన రద్దీ
- టోల్‌గేట్ మలుపు దగ్గర బారులు తీరిన వాహనాలు
- సమస్య పరిష్కరించాలని దేవస్థాన అధికారులకు వినతి

శ్రీశైలం:
ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం, వేసవి సెలవులు కావడంతో



తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఆన్‌లైన్ ద్వారా టికెట్లు పొందిన భక్తులు మల్లికార్జున స్వామి వారికి రుద్రా భిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాధారణ భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో టోల్‌గేట్ మలుపు వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడిరది. పెద్దఎత్తున వచ్చిన వాహనాలు శివపార్వతుల విగ్రహాల వద్ద నిలిపివేయడంతో ఆలయానికి వచ్చి తిరిగి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. రద్దీ రోజుల్లో ట్రాఫిక్ సమస్యను చక్క దిద్దడంతో పాటు, సమస్యలు తలెత్తకుండా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో అలర్లకు వైసీపీ నేతలే కారణం

- అధికారుల వ్యవహార శ్కెలి అనుమానంగా ఉంది
- ఎన్నికల సంఘానికి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తాం
- బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం

విజయవాడ, మహానాడు:
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం ఆదివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన పోలింగ్ శాతం చూస్తే ప్రజల స్పందన అర్థమవుతోందని, ఎన్నికల సంఘం తీసుకున్న అనేక చర్యలతో ప్రజలు ఓట్లు వేసేందుకు తరలి వచ్చారన్నారు. ఐప్యాక్ టీం సమావేశంలో 151 ఎమ్మెల్యే, 22 ఎంపీ వస్తాయని జగన్ చెప్పుకుంటున్నారని, దీనినే దింపుడు కళ్లెం ఆశ అంటారనేది వాళ్లు తెలుసు కోవాలని వ్యాఖ్యానిం చారు. ప్రజలు బ్యాలెట్ బాక్సులలో తమ నిర్ణయం సిద్ధం చేశారు.. వైసీపీ ఓటమి ఖాయమన్నారు. ఇసుక తవ్వకాలు ఏపీలో యథేచ్ఛగా జరుగుతున్నా యని, దీనిపై కలెక్టర్లు అసత్యాలతో నివేదికలు ఇచ్చారని తెలిపారు. ఇసుక మాఫియాను కంట్రోల్ చేయాల్సిన అధికారులే అక్రమార్కు లకు వంత పాడుతున్నారు. సీఎస్ జవహర్‌రెడ్డి కూడా అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. పెన్నన్ల విషయంలోనే సీఎస్ వ్యవహార శ్కెలి అనేక అనుమానాలకు తావిచ్చిందని వ్యాఖ్యానించారు. వివిధ ఆరోపణల్లో ఉన్న అధికారులను తప్పించాలని మేము కోరితే..వారిని ప్రాధాన్యత పోస్టుల్లో వేశారని తెలిపారు.

## అల్లర్లకు వైసీపీ నేతలే కారణం

ఆళ్లగడ్డ, తిరుపతి, ఇతర ప్రాంతాల్లో జరిగిన అల్లర్లు కూడా



వైసీపీ ఓటమిని తెలియ చేస్తున్నాయి. పోలీసులు ముందు చూపుతో వ్యవహరించక పోవడం వల్లే ఈ దాడులు జరిగినట్లు అర్థం అవుతుంది. స్ట్రాంగ్ రూమ్‌కు సమీపంలో పార్టీలు పెడితే.. ఎలా అనుమతి ఇచ్చారో చెప్పాలి. పోలింగ్ అనంతరం పోలీసులు, టీడీపీ నేతలపై దాడి చేసి తలలు పగులకొట్టింది వైసీపీ నేతలు కాదా అని ప్రశ్నించారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న అధికారుల జాబితాను ఎన్నికల సంఘానికి అందజేస్తామని తెలిపారు. వైసీపీ నేతలకు ఓటమి తేలిపో యింది.. అందుకే ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో అధికారులు, పోలీసులు తమ మాట వినడం లేదని పేర్ని నాని, అంబటి రాంబాబు ఇప్పుడు అంటున్నారని, మరి ఇదే నాని గతంలో ఎస్పీ ఎవడు నాక న్నా తక్కువ అంటూ రంకెలు వేయ లేదా అని ప్రశ్నించారు.

అంబటి రాంబాబు, అనిల్‌కుమార్, అప్పిరెడ్డి వంటి వారు నోరు పారేసుకోలేదా అని ప్రశ్నించారు. కేంద్రంలో 400 సీట్లు, ఏపీలో ఎన్డీఏ కూటమి 160 సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతిపై విచారణ ఉంటుందని వెల్లడిరచారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024

## నేటి నుంచి సీఐఎస్ఎఫ్ భద్రతలో పార్లమెంట్



**న్యూఢిల్లీ, మహానాడు**


నూతన పార్లమెంట్ భద్రత బాధ్యతలను సోమవారం నుంచి సీఐఎస్ఎఫ్ చేపట్ట నుంది. 3,317 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు సీఆర్పీఎఫ్, పార్లమెంట్ డ్యూటీ గ్రూప్, సెక్యూరిటీ గ్రూప్, ఢల్లీ పోలీస్ సం యుక్తంగా పనిచేసేవి. గత డిసెంబరులో ఆగంతకులు పార్లమెంటులో ప్రవేశించడంతో కలకలం చెలరేగింది. దీంతో భద్రత బాధ్యతలను సీఐఎస్ఎఫ్‌కు అప్పగించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించింది.

# అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు

- 31 నాటికి కేరళలో ప్రవేశించే అవకాశం
- 22న బంగాళాఖాతంలో అల్పపీడనం
- కోస్తా, రాయలసీమలో వర్షాలు
- తెలంగాణ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ

**అమరావతి:**

నైరుతి రుతుపవనాలు అండమాన్‌ను తాకాయి. ఈ నెల 31 నాటికి కేరళలో ప్రవేశించే అవకాశం ఉందని, జూన్ మొదటి వారంలో రాయల సీమలోకి రావచ్చని వాతా వరణ శాఖ వెల్లడిరచింది. రుతుపవనాల ప్రభావంతో ఈ నెల 22న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి 24వ తేదీ నాటికి వాయు గుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. ఛత్తీస్‌గడ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా ద్రోణి ప్రభావం ఉంటుందని, కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించింది. తెలంగాణ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరో నాలుగురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తా యని తెలిపింది.



# కౌంటింగ్‌కు ఆటంకాలు కలిగిస్తే కఠిన చర్యలు

**పోలీసులపై గౌరవం పెరిగేలా పనిచేస్తా**

**తప్పు చేస్తే సహించేది లేదు**

**తిరుపతి నూతన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

**తిరుపతి, మహానాడు:**

తిరుపతి నూతన ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇక్కడ ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్నానని, దీనిని చాలెంజింగ్‌గా భావిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష జరిపి ఇక్కడ పరిస్థితులపై తెలుసుకుని శాంతిభద్రతలను అదుపులోకి తీసుకువచ్చి, ఎన్నికల





కౌంటింగ్ ప్రక్రియ సజావు గా సాగేలా చేయడమే మొదటి బాధ్యత అని పేర్కొన్నారు. సమస్యాత్మక, అత్యం త సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ప్రజలకు పోలీసులపై మరింత గౌరవం పెరిగేలా పనిచేస్తానని చెప్పుకొచ్చారు. సిబ్బంది తప్పు చేసిన సహించేదిలేదన్నారు.

ఎవరైనా ఈసీ అదేశాలకు అనుగుణంగా పని చేయాల్సిందేనని, ఎవరైనా రాజకీయ నాయకులకు మాటలకు తలొగ్గి తప్పు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌కు ఎవరైనా అటంకాలు కలిగించి లా అండ్ ఆర్డర్‌కు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దిగిపోయే ముందు బిల్లుల చెల్లింపుల్లో చేతివాటం



**బినామీ, సొంత కాంట్రాక్టర్లకు జగన్ ప్రాధాన్యం**

**చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట, మహానాడు:**

దిగిపోయే ముందు కాంట్రాక్టర్లకు పెండిరగ్ బిల్లుల చెల్లింపుల్లో అధికార వైకాపా చేతివాటానికి పాల్పడు తోందని చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారా వు ఆరోపించారు. బినామీ కాంట్రాక్టర్లకు తొలి ప్రాధాన్యం, కమీషన్లు ఇచ్చే సొంత కాంట్రాక్టర్లకు రెండో ప్రాధాన్యంగా రూ.వేల కోట్లు చెల్లిస్తూ జగన్‌రెడ్డి ఖజానా మొత్తం దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీలకు చెందాల్సిన నిధులను దారి మళ్లించారు. అప్పులు, బాండ్ల రూపంలో తెచ్చిన వేల కోట్లు కూడా అయిన వారికే పంచిపెడుతున్నారు. వాస్తవానికి సంక్షేమ పథకాలకు జమ చేయగా మిగిలి నిధులు ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించాల్సి ఉందన్నారు. దీనిపై గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగు లకు పీఎఫ్, మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్ వంటివి కూడా చెల్లించకపోవ డం దారుణమన్నారు. వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల సేవలు నిలిపివేసే దుస్థితికి తెచ్చారని మండిపడ్డారు.

జగన్ చెప్పినట్లు ఆడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఎన్నికల సంఘం సాగనంపా ల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికశాఖలో దారి తప్పిన అధికారులపై వేటు వేస్తే మేలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో హింస చంద్రబాబు, పురందేశ్వరి కుట్రే..



**ఎన్నికలకు ముందు బాబు లేఖ రాయించారు**

**అధికారుల మార్పులో వారిదే కీలకపాత్ర**

**కారకులెవరో సిట్ నిగ్గు తేల్చాలి**

**సత్తెనపల్లి వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, మహానాడు:**

సత్తెనపల్లి వైసీపీ కార్యాలయంలో వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు ఆదివారం విలేఖరుల సమా వేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో హింస చంద్రబాబు, పురందే శ్వరి కుట్రేనని ఆరోపించారు. పలనాడు, అనంతపురం జిల్లాల్లో ఉన్న ఎస్పీలను ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషన్ మార్చింది. ఇంకా పలుచోట్ల అధికారు లను మార్చారు. బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు, చంద్రబాబు వదిన పురందేశ్వరి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం వల్లే వారిపై చర్యలు తీసుకు న్నారన్నారు. చంద్రబాబు, పురం దేశ్వరి, పవన్‌కళ్యాణ్ కలిసి ఈ కుట్ర చేశారా? కుట్రలు చేసి ఎన్నికల కమిషన్‌కు పనిగట్టుకుని ఫిర్యాదులిచ్చి ఐపీఎస్‌లను మార్చి తప్పుడు ఓట్లను వేయించుకోవాలనే గందరగోళంలోనే ఇంత హింస జరిగిందా? ఎంతకైనా బరితెగించి ఎన్నికల్లో గెల వాలని అనుకున్నారా? అన్న సందేహాలు కలుగుతు న్నాయన్నారు. ఇంత దుర్మార్గానికి అసలు కారకు లెవరో నిగ్గు తేల్చాలని సిట్‌ను, ఎన్నికల సంఘాన్ని కోరుతున్నామన్నారు.



## సిట్ బృందానికి అంబటి ఫిర్యాదు

**సత్తెనపల్లి, మహానాడు:**

సత్తెనపల్లిలో జరిగిన అల్లర్లపై విచారణ చేయాలని సిట్ అధికారులను వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు కోరారు. ఈ మేరకు నరసరావుపేట రూరల్ పోలీ సుస్టేషన్‌లో ఆదివారం సిట్ బృందాన్ని కలిసి ఫిర్యాదు చేశారు. రూరల్ సీఐ రాంబాబుపై చర్యలు తీసుకోవాలని, అల్లర్లలో ఆయన పాత్రపై విచారణ చేయాలని కోరారు.

## అమెరికాలో తుఫాన్ బీభత్సం..

**నలుగురి మృతి**

అమెరికాలోని నాలుగో అతిపెద్ద నగరమైన హ్యూస్టన్ పెను తుఫాన్‌తో వణికి పోయింది. ఈ తుఫాన్ కారణంగా నలుగురు మృతిచెందారు. 8



లక్షల గృహాలు, వాణిజ్య సంస్థలు అంధకారంలో చిక్కుకున్నాయి. వేలాది భవనాల కిటికీలు ధ్వంసమయ్యాయి. వరద నీటితో పలు వీధులు జలమయమయ్యాయి. కార్లు, ఇతర వాహనాలు నీట మునిగాయి. ముందుజాగ్రత్త చర్యగా అన్ని పాఠశాలలను మూసివేశారు. రెండు విమానాశ్రయాల్లో విమానాల రాక పోకలకు అంతరా యం ఏర్పడిరది.

## ఇరాన్ అధ్యక్షుడి హెలికాప్టర్‌కు ప్రమాదం

**జోల్ఫా సమీపంలో కుప్పకూలినట్లు అనుమానాలు**

**ఆయనతో పాటు విదేశాంగమంత్రి, అధికారులు**

**అధికారిక ప్రకటన చేయని ప్రభుత్వం**

**ఇరాన్:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తోన్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే అది కూలిపోయి ఉండొచ్చనే అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్‌లోని జోల్ఫా సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారిక మీడియా వెల్లడిరచింది. ఆ సమ యంలో రైసీ ప్రయాణిస్తున్న



హెలికాప్టర్‌తో పాటు కాన్వాయ్‌లో మరో రెండు హెలికాప్టర్లు ఉన్నట్లు పేర్కొంది. అధ్యక్షుడితో పాటు విదేశాంగ మంత్రి హుసేన్ అమిరాబ్దోల్లాహియన్, తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్ గవర్నర్, ఇతర అధికారు లు ప్రయాణిస్తున్నట్లు తెలిపింది. ఒక స్థానిక అధికారి అది కూలినట్లు పేర్కొన గా దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన లేదు. సహాయక బృందాలు ఘటనాస్థలానికి బయలుదేరాయని, అయితే భారీవర్షం, గాలులతో అక్కడ ప్రతి కూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం.

## భర్తను కొట్టిన వైన్స్ సిబ్బందిపై భార్య దాడి

**హైదరాబాద్:** వైన్ షాప్ సిబ్బంది తన భర్తను కొట్టారని ఆగ్రహించిన భార్య వారిపై దాడి చేసిన ఘటన హైదరాబాద్ మధురానగర్‌లో జరిగింది. ఓ వ్యక్తి మద్యం కొనేందుకు దుకాణానికి వెళ్లగా పేమెంట్ విషయంలో మాటా మాటా పెరిగి సిబ్బంది అతడి తల పగులగొట్టారు. ఇంటి కొచ్చిన భర్తను చూసి ఆగ్ర హంతో భార్య వైన్ షాపు దగ్గరకు వెళ్లి నిలదీసింది. సిబ్బందిపై దాడి చేసి మందు బాటిళ్లను ధ్వంసం చేసింది.



దీంతో పోలీసులు సిబ్బందితో పాటు మహిళపై కేసు నమోదు చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ సోమవారం 20, మే 2024



## ‘కల్కి 2898 ఎడి’ భైరవకు నమ్మకమైన స్నేహితుడు ‘బుజ్జి’

మాగ్నమ్ ఓపస్ ‘కల్కి 2898 ఎడి’ చుట్టూవున్న ఎక్సయిట్మెంట్ ప్రపంచవ్యాప్తంగా సినీ ఔత్సాహికులలో నెక్స్ట్ లెవల్ కు చేరుకుంది. మే 22, 2024న ఐదవ సూపర్‌స్టార్, భైరవ ప్రాణ స్నేహితుడైన బుజ్జి ని రివల్ చేయనున్నారనే ఎనౌన్స్మెంట్ తో ఎక్సయిట్మెంట్ అవధులు లేని ఆనందాన్ని తాకింది. ‘ఫ్రమ్ స్క్రాచ్ ఇపి4: బిల్డింగ్ ఎ సూపర్‌స్టార్’ అనే పేరుతో బిహైండ్ ది స్క్రీన్ గ్లింప్స్ తో, జూన్ 2020లో దర్శకుడు నాగ్ అశ్విన్ గొప్ప విజన్ తో ప్రారంభించినప్పటి నుంచి “సూపర్‌హీరో”, “భైరవ’గా ప్రజెంట్ చేసిన వీడియోతో క్రియేటర్‌లు ప్రేక్షులుని అద్భుతమైన ప్రయాణంలో తీసుకెళ్తారు. ‘బెస్ట్ ఫ్రెండ్,” “బెస్ట్ కంపానియన్” బుజ్జి నెటిజన్లను గెస్సింగ్ లో వుంచడంతో పాటు 5వ సూపర్‌స్టార్ గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తిని కలిగిస్తుంది. 2 నిమిషాల 22 సెకన్ల వీడియో గ్యారేజ్ సెట్టింగ్‌లో ప్రభాస్‌తో ఒక మిస్టీరియస్ ఎన్‌కౌంటర్‌తో సహా టీసింగ్ గ్లింప్స్ ని అందిస్తూ, మే 22న బుజ్జి గ్రాండ్ డెబ్యు కోసం ఆసక్తిని పెంచుతుంది. ఇటీవల కల్కి 2898 ఎడి నుంచి విడుదలైన అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్ర ప్రేక్షకులని మంత్రముగ్దులని చేసింది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, ఇంగ్లీషు భాషలలో రివిల్ టీజర్, ట్రూ పాన్-ఇండియన్ టీజర్‌గా సెలబ్రేట్ చేసుకుంది.



## ’యేవమ్’లో ‘వశిష్ట ఎన్ సింహ’గా యుగంధర్

రీసెంట్ గా మహిళలను ఉద్దేశించి ‘ఆడపిల్లనే అయితే ఎంటటా’ అనే హుక్ లైన్ తో చాందినీ చౌదరి క్యారక్టర్ పోస్టర్ ను, అలాగే హాట్ లుక్ లో ‘నా బాడీ సూపర్ డీలక్స్’ అంటూ ఆషు రెడ్డి పోస్టర్ ను అలానే అలాగే పోలీస్ ఆఫీసర్‌గా ఆక్టర్ భరత్‌తో “ఇన్ ఏ క్రైమ్ దేర్ ఆర్‌నో కోఇన్సిడెన్సేస్’ అని పోస్టర్ రిలీజ్ చేశారు, ఆ పోస్టర్స్ అన్నింటికీ విశేష స్పందన లభించింది, ఇప్పుడు అదే తరహాలో మరో వైదిధ్యమైన కారక్టర్ పోస్టర్ ను రిలీజ్ చేసారు, కన్నడ రాయల్ స్టార్ వసిష్ఠ ఎన్ సింహ ను ‘యుగంధర్’ లుక్ లో పంచ కట్టులో చేతిలో డమరుకం పట్టుకుని “ఏం? నేను సరిపోనా? అనే హుక్ లైన్ తో మరో పోస్టర్ లాంచ్ చేశారు.

యుగంధర్ తెలుగులో ఇప్పటి వరుకు చేసిన అన్ని క్యారెక్టర్ లతో పోలిస్తే ఈ లుక్ చాలా యునీక్ గా ఉంది అని ప్రేక్షకుల నుండి కామెంట్స్ వస్తున్నాయి.



## అక్కడ ముగిసింది.. ఇక్కడ మొదలైంది

నిన్న మొన్నటివరకూ మెగా ఫ్యామిలీ హీరోలంతా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సంగతి తెలిసిందే. రామ్ చరణ్..వరుణ్ తేజ్..సాయితేజ్..వైష్ణవ్ తేజ్ ఇలా అంతా జనసేనకు మద్దతుగా ప్రచారం చేసారు. మెగాస్టార్ చిరంజీవి నేరుగా పిఠాపురం వచ్చి ప్రచారం చేయలేదు గానీ తమ్ముడికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అలాగే కూటమి తరుపున పోటీ చేస్తోన్న వారందర్నీ గెలిపించాలని సోషల్ మీడియా వేదికగా వీడియోలు కూడా రిలీజ్ చేసారు. వీళ్లందరికీ కాంట్రాస్ట్ గా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాత్రం నంద్యాల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. తన స్నేహితులు కావడంతోనే పార్టీలతో సంబంధం లేకుండా తన సహకారాన్ని అందించారు.

ఇలా చేయడంతో మెగా-అల్లు అభిమానుల మధ్య ఎలాంటి వైరం తలెత్తిందో తెలిసిందే. అభిమానుల మధ్య సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే జరిగింది. అయితే ఇదంగా ముగిసిన గతం. తాజాగా ఈ హీరోలంతా మళ్లీ మ్యాకప్ లు వేసుకుని షూటింగ్ లకు బయల్దేరారు. చరణ్ గేమ్ ఛేంజర్ షూటింగ్ లో పాల్గొంటున్నాడు. ఆర్సీ 16 కూడా వచ్చే నెల నుంచి పట్టాలెక్కించనున్న నేపథ్యంలో గేమ్ ఛేంజర్ తన పోర్షన్ జూన్ కల్లా పూర్తి చేయాలని ముందుకు కదిలాడు. చిరంజీవి కూడా ఎన్నికలు సహా ఎండలు ఎక్కువగా ఉండటంతో ఇన్ని రోజులు బ్రేక్ తీసుకున్నారు. ఆయన కూడా విశ్వంభర షూట్ లో బిజీ అయ్యారు. సాయితేజ్..వైష్ణవ్ తేజ్ ఇద్దరు కొత్త ప్రాజెక్ట్ పనుల్లో బిజీ అయ్యారు. వరుణ్ తేజ్ ‘మట్కా’ షూటింగ్ ని తిరిగి ప్రారంభించాడు. ఇక అల్లు అర్జున్ కూడా ‘పుష్ప-2’ షూట్లో బిజీ అయ్యాడు. ఈ సినిమా షూట్ కూడా డిలే అవ్వడంతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని పరుగు మొదలు పెట్టాడు.

ఇలా మెగా హీరోలంతా మళ్లీ బ్యాక్ టూ పెవిలియన్ అనిపించారు. పొలిటికల్ వార్ కి ముగింపు పలికి షూటింగ్ అనే కొత్త వార్ లోకి దిగారు. రాజకీయాల్లో విమర్శలు-ప్రతివిమర్శలు సహజం. వాటిని సీరియస్‌గా తీసుకునే అవకాశం లేదు. ఎందుకంటే సినిమా వేరు..రాజకీయం వేరు అని ఇండస్ట్రీకి చెందిన ప్రతీ ఒక్కరూ భావిస్తారు. అదే పాజిటివ్ ఎనర్జీతో అంతా ముందుకెళ్తున్నారు.



## స్కూల్ వయసులోనే చాలా ట్రోల్స్ ఎదుర్కొన్నా...

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు అవ్వడంతో జాన్వీ కపూర్ హీరోయిన్ అవ్వక ముందు నుంచే సెలబ్రిటీ అనే విషయం తెల్సిందే. జాన్వీ కపూర్ స్కూల్ లో చదువుతూ ఉన్నప్పటి నుంచే చాలా మంది శ్రీదేవి మరియు బోనీ కపూర్ లను మీ పాపను హీరోయిన్ గా చేస్తారా అంటూ అడిగేవారట. మీడియాలో జాన్వీ కపూర్ మరియు ఖుషి కపూర్ ల ఫోటోలు రెగ్యులర్ గా వస్తూ శ్రీదేవి కిడ్స్ అంటూ కథనాలు వచ్చేవి. సాధారణంగా సెలబ్రిటీలు ఎదుర్కొనే ఎన్నో ఇబ్బందులను జాన్వీ కపూర్ హీరోయిన్ అవ్వక ముందే ఎదుర్కొందట. తన బాడీ షేమింగ్ మొదలుకుని ఎన్నో విషయాల గురించి స్కూల్ ఏజ్ లోనే ట్రోల్స్ ఎదుర్కొన్నాను అంటూ జాన్వీ కపూర్ తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. హిందీలో ఈమె నటించిన మహీ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా చిన్నతనంలో తాను ఎదుర్కొన్న ట్రోల్స్ గురించి చెప్పుకొచ్చింది. ముఖ్యంగా తాను స్కూల్ లో ఉన్న సమయంలోనే కొందరు నా ఫోటోను మార్ఫింగ్ చేసి పో ర్న్ సైట్ లో పెట్టారట. దాంతో నా స్నేహితులు గేలి చేసేవారు. అప్పుడే ట్రోల్స్ ను ఎదుర్కోవడం మొదలు పెట్టాను. నన్ను ఏదో విషయం చూపించి విమర్శించే వారి గురించి ఎక్కువ ఆలోచించి నా పనిని నేను వదిలేయను. వారి విమర్శలు పట్టించుకోకుండా నేను ఏం చేయాలో అదే చేసుకుంటూ ముందుకు సాగుతున్నాను అంది. జాన్వీ కపూర్ ఇప్పటికి కూడా సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఏదో ఒక విషయంలో ట్రోల్స్ ను ఎదుర్కొంటూనే ఉంటుంది. అయితే వాటిని తాను పట్టించుకోను అంది. కానీ తన కుటుంబ సభ్యుల గురించి ఎవరైనా, ఏమైనా ట్రోల్ చేస్తే మాత్రం తట్టుకోవడం నా వల్ల కాదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది.

## కేన్స్‌లో కియారా





రోమ్ వెళితో రోమన్‌లా ఉండాలని అంటారు.. కానీ కేన్స్ కి వెళ్లిన కియరాకు ఏమైందో తెలిస్తే షాక్ అవుతారు! వివరాల్లోకి వెళితే.. అందాల కథానాయిక కియారా అద్వానీ 2024 కేన్స్‌లో అరంగేట్రం చేసింది. ఈవెంట్లో కియరా హంగామా ఆషామాషీగా లేదు. ఈ బ్యూటీ సందడికి సంబంధించిన ఒక స్పెషల్ వీడియో తాజాగా వైరల్‌గా మారింది. అయితే నెటిజనులు వెంటనే ఒక విషయాన్ని గ్రహించారు. కియరా తన భాష యాసను అనూహ్యంగా మార్చేసిందని కనిపెట్టేయడమే గాక.. తనపై తీవ్రంగా విమర్శలు ఎక్కుపెట్టారు. కియరా ఇప్పుడే ఇలా ఎందుకు చేసింది? అంటూ చాలా మంది ప్రశ్నించారు. కియారా ఫ్రెంచ్ రివేరాలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా మారింది. క్రేప్ ఐవరీ గౌనులో ఈ బ్యూటీ ఫస్ట్ లుక్ .. అందమైన నారింజ రంగు దుస్తులలో రెండవ లుక్ ఇప్పటికే వైరల్ అయ్యాయి. కియారా అద్వానీ మూడవ ప్రదర్శనగా .. సినీరంగానికి చెందిన మహిళలను గౌరవించడం కోసం రెడ్ సీ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన గాలా డిన్నర్‌కు హాజరయ్యింది. ఈ పార్టీలో కియారా అద్వాణీ లేస్ గ్లోవ్స్‌తో పింక్ అండ్ బ్లాక్ గౌనులో అద్భుతంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి హాజరవడం ఎంత గౌరవంగా భావిస్తోందో తెలిపిన వీడియో వైరల్‌గా మారింది. అయితే అభిమానులు కియరా భాష యాసను డీప్ గా పరిశీలించి విమర్శలు ఎక్కుపెట్టారు. కియరా మారిన యాసపై అభిమానులు చాలా ఆశ్చర్యపోయారు. చాలామంది దీనిని - ఫేక్ - అని అభివర్ణిస్తున్నారు. కియరా ఏంటి ఇలా మాట్లాడుతోంది.. కేన్స్ కి వెళ్లాకే ఇలా అయిందేమిటీ? అన్న కామెంట్లు వినిపించాయి. మొత్తానికి కియరా క్లిప్ అంతర్జాలంలో వైరల్ గా మారింది కియారా అద్వాణీ తదుపరి వరుస చిత్రాలతో అభిమానులను అలరించనుంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144